అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9: 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పొరుగు సేవలు అందించేందుకు, జాబితాలో నమోదు చేసుకోవడానికి అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల(కాంట్రాక్టు లేబర్ రెగ్యులరైజేషన్ అండ్ అడాప్షన్ యాక్టు 1970) నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్, అవుట్ సోర్సింగ్ కమిటీ చైర్మన్ ఉదయ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10 నుంచి 24 వరకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో రుసుము చెల్లించి దరఖాస్తులు తీసుకోవాలని, 26వ తేదీలోగా అందించాలని తెలిపారు.

లోక్‌అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9: రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో మార్చి 9న లోక్‌అదాలత్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లాప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణంలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీసీ కెమెరాలతో చోరీలకు అడ్డుకట్ట

గ్రామస్తులతో మాట్లాడుతున్నఎస్సై ర వి

వెల్దండ, ఫిబ్రవరి 9 : సీసీ కెమెరాలతో చోరీలకు అడ్డుకట్టవేయవచ్చని ఎస్సై రవి అన్నారు. ఇటీవల మండలంలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో శుక్రవారం గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో ఇటీవల వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. దీంతో మాజీ సర్పంచు వెంకటేశ్వర్‌రావు సీసీ కెమెరాలను తాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో కృష్ణయ్య, రవీందర్‌రావు, జంగయ్య, రాములు, కార్యదర్శి రాములు తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలి

సీసీ రోడ్డుప నులనుప రిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 9 : అభివృద్ధి పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయడమే కాకుండా, నాణ్యతగా చేయాలని మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం సూచించారు. శుక్రవారం పట్టణంలో 14వ వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కాలనీల్లో అవసరానుసారంగా అభివృద్ధి పనులు చేపడతామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల మధు పాల్గొన్నారు.

అచ్చంపేట సీఐని కలిసిన బీఆర్ఎస్ నేతలు

సీఐర వీందర్‌కుబొ కేఅం దజేస్తున్నబీఆ ర్ఎస్‌నే తలు

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 9: అచ్చంపేట సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి.రవీందర్‌ను శుక్రవారం తన కార్యాలయంలో బీఆర్ఎస్, ప్రజాసంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. శాలువాతో సన్మానించి బొకే అందించారు. కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సిం హ, మాజీ చైర్మన్ తులసీరాంనాయక్, కౌ న్సిలర్లు మన్నుపటేల్, రమేష్, గోపిశెట్టిశివ, రంగాపూర్ సర్పంచ్ లోక్యానాయక్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోకల మనోహర్, నాయకులు అమీనోద్దీన్, తిరుపతియాదవ్, సుంకరి బాలరాజు, లింగం, రాజు, గొర్ల నర్సింహ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, తరుణ్, రాఘవేందర్, రవి, గణేశ్, ఐనోల్ యువజన కాంగ్రెస్ నాయకులు రమేశ్‌నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పాత్కుల శ్రీశైలం, ఆనంద్, మల్లయ్య, మల్లేశ్, నిరంజన్ రామ్ రహీం ఆటో యూనియన్ సభ్యులు మహబూబ్‌అలీ, వెంకటేశ్, శ్రీనివాసచారి, జహంగీర్, చందు, బూరన్ ఉన్నారు.

విద్యార్థులకు మలబార్‌ట్రస్ట్ ఆర్థికసాయం అందజేత

విద్యార్థులకు చెక్కు అందిస్తున్న మలబార్ ట్రస్ట్ నిర్వాహకులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 9 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 224 మంది విద్యార్థులకు మలబార్ గోల్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.18లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థికసాయం అందజేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రజాకవి జయరాజ్, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మలబార్ గోల్డ్ ట్రస్ట్ చైర్మన్ జిశాన్, అజిత్, అఖిల్, సుధాకర్, హన్మంత్‌రెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుధాకర్, వెల్దండ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, శ్రీనివాస్, అధ్యాపకులు వేణు, సదానందం, రమాకాంత్, నయీం, పరశురాం, బాలరాజు, భీమేశ్, మల్లేశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం వాయిదా

బిజినేపల్లి, ఫిబ్రవరి 9: మండల కేంద్రం గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం నిర్వహించిన తైబజార్ వేలానికి ప్రభుత్వ ధర రానందున శనివారానికి వాయిదా వేసినట్లు పంచాయతీరాజ్ అధికారి రామ్మోహన్ తెలిపారు. ఆనందగిరి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి జాతర, గురువారం జరిగే సంత సంవత్సరానికిగానూ తైబజార్ వసూలు చేసుకునేందుకు వేలంను నిర్వహించినట్లు తెలిపారు. కాగా బిజినేపల్లికి చెందిన అనిల్ గౌడ్ రూ.40 లక్షల వరకు ప్రభుత్వం నిర్ణయించిన సమయం వరకు వేలంలో పాల్గొన్నారు. వేలంలో రూ.40లక్షలు ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే తక్కువ కావడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాములునాయక్, పంచాయతీ కార్యదర్శి మహేశ్, శ్రీశైలం, సిబ్బంది ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు చెల్లించాలి

- కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్ల ధర్నా
- సర్వేల పేరున పనిభారం మోపుతున్న ప్రభుత్వం
- అదనపు పనికి అదనంగా డబ్బులు ఇవ్వాల్సిందే..

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9 : పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూ డిన వినతిపత్రాన్ని అదనపు డీఎంహెచ్‌వో రవికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చే తక్కువ వేతనాన్ని కూడా ప్రతినెలా చెల్లించకపోవడంతో కార్యకర్తలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెండు నెలలుగా బడ్జెట్ లేదని పారితోషికాలు ఇవ్వలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో ఆశ వర్కర్లపై అదనపు పనిభారాన్ని మోపుతూ రేషన్‌కార్డులు, గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను సర్వే చేయాలని చెబుతున్నారని, అదనపు పనికి అదనంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సర్వేను బహిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పర్వతాలు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఈశ్వర్, సహాయ కార్యదర్శి రామయ్య, మల్లేశ్, జిల్లా కోశాధికారి అశోక్, శివ, రాములు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, శశికళ, వరలక్ష్మి, చంద్రకళ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

కొల్లాపూర్ నియోజకవర్గంలో 2,38,459మంది ఓటర్లు

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను ప్రకటించిన నేపథ్యంలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఓటర్ల వివరాలను స్థానిక సహాయ ఓటరు నమోదు అధికారి శ్రీకాంత్ శుక్రవారం విడుదల చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,38,459 ఉన్నారు. ఇందులో పురుషులు 1,20,511ఓటర్లు, మహిళా ఓటర్లు 1,17,943 ఉండగా, థర్డ్ జెండర్లు ఐదు ఓటర్లు ఉన్నారు. మండలాల వారీగా పరిశీలి స్తే.. పెద్దకొత్తపల్లి మండలంలో పురుషులు 24,217 ఓటర్లు, మహిళలు 23,845 ఓటర్లు, థర్డ్ జెండర్లు ముగ్గురు మొత్తం 48,065 ఓటర్లు. కోడేరు మండలంలో పురుషులు 18,262 ఓటర్లు, మహిళా ఓటర్లు 17,638 ఓటర్లు మొత్తం 35,900. పాన్‌గల్ మండలంలో పురుషులు 21,103 ఓటర్లు,మహిళలు 20,365 ఓటర్లు, థర్డ్ జెండర్ ఒకరు, మొత్తం 41,469 ఓటర్లున్నారు. వీపనగండ్ల మండలంలో పురుషులు 11,729 ఓటర్లు, మహిళలు 11,551 ఓటర్లు, థర్డ్ జెండర్ ఒకరు, మొత్తం 23,281 ఓటర్లున్నారు. చిన్నంబావి మండలంలో పురుషులు 12,378,మహిళలు 12,443 ఓటర్లు మొత్తం 24,821ఓటర్లున్నారు. పెంట్లవెల్లి మండలంలో పురుషులు 8,868, మహిళలు 8,706 మొత్తం 17,574 ఓటర్లున్నారు. కొల్లాపూర్ మండలంలో పురుషులు 23,954, మహిళలు 23,395, మొత్తం 47,349 ఓటర్లున్నారు. ఓటు నమోదు కానిచో ఫారం-6 ద్వారా, ఏవైనా సవరణలు ఉంటే ఫారం-8 ద్వారా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారి శ్రీకాంత్ తెలిపారు.

డబుల్ ఓట్లపై బీజేపీ నేత మర్రి శశిధర్‌రెడ్డి ఈసీవోకు ఫిర్యాదు

కొల్లాపూర్ నియోజకవర్గంలో 16,623 ఓటర్లు డబుల్ ఉన్నారని చీఫ్ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గతంలోనే పీఎస్ఈ, డీఎస్ఈ ద్వారా గుర్తించి డబుల్ ఓటర్లకు నోటీసులను రిజిస్టర్ పోస్టు ద్వారా పంపి, తొలగించినట్లు సహాయ ఓటరు నమోదు అధికారి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఎవరికైనా డబుల్ ఓటు నమోదు ఉంటే గుర్తించి ఆయా తాసీల్దార్ కార్యాలయాల్లో ఒక ఓటును తొలగించుకోవాలని, లేనిపక్షంలో ఉద్దేశపూర్వకంగానే కలిగి ఉన్నారని భావించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'పది' పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

- డీఈవో గోవిందరాజులు

కొల్లాపూర్/ పెంట్లవెల్లి, ఫిబ్రవరి 9: వచ్చే నెలలో జరుగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రత్యేక దృష్టి సారించాలని డీఈవో గోవిందరాజులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను ఆదేశించారు. పెంట్లవెల్లి, కొల్లాపూర్‌లోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర, కేజీబీవీ విద్యాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఎఫ్ఎల్, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలుపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో తరగతి గదిలో అమలు చేయాలని చెప్పారు. పదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోజూ ఉదయం, సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు తమకు మిగిలిన 30 రోజుల సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా సిద్ధంకావాలని డీఈవో సూచించారు. కేజీబీవీల్లో అమలు చేస్తున్న మెనూ గురించి విద్యార్థినులను అడిగితెలుసుకున్నారు. రానున్న ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

పెంట్లవెల్లి హైస్కూల్‌లో విద్యార్థుల ప్రగతినిప రీక్షిస్తున్న డీఈవో గోవిందరాజులు

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 9 : రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు లత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడి చదువుకునే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, శోభన్‌బాబు, యాదగిరి, సురేశ్, పీఈటీ శేఖర్ ఉన్నారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9: పీఆర్‌టీయూ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు రాఘవేందర్ పీఆర్‌టీయూ జెండావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం సేవలందిస్తున్నదన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయుడు పోషన్నను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉపేందరరావు, సాయిప్రకాశ్‌రెడ్డి, నరేశ్, పార్వతమ్మ, లక్ష్మీనర్సింహ, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

12న వ్యవసాయ యంత్రాల ప్రదర్శన మేళా

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: ఈనెల 12వ తుదీర ఉదయం 10గంటలకు పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలపై పనిచేస్తున్న అఖిల భారత సమన్వయ పరిశోధన సంస్థ, హైదరాబాద్ వారితో కలిసి వ్యవసాయ యంత్రాలపై ప్రదర్శన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి నాగరాజు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉదయం 10 గంటలకు కేవీకేకు చేరుకోవాలని కోరారు.

టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఎంపీపీ ప్రతాప్ గౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి స్నాక్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పది విద్యార్థులు పరీక్షల్లో ఏ గ్రేడ్ సాధించేందుకు సాయంకాలం మంత్రి జూపల్లి కృష్ణారావు సూచన మేరకు స్నాక్స్, ప ండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, హెచ్ఎం మద్దిలేటి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఈవీఎం మాక్ పోలింగ్‌తో ప్రజలకు అవగాహన

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. దీనికోసం స్థానిక తాసీల్దార్ కార్యాలయం వరండాలో ఈవీఎంను ఏర్పాటు చేశారు. మూడు రోజులుగా కార్యాలయానికి వచ్చే సందర్శకులు సైతం మాక్ పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటూ తమ అనుమానాలను నివృత్తి చేసుకుంటున్నారు. శుక్రవారం తాసీల్దార్ శ్రీకాంత్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గోవింద్‌రెడ్డి ఈవీఎం పనితీరును పరిశీలించారు.

మాక్ పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

పీవీకి 'భారతరత్న'పై కవులు, రచయితల హర్షం

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: భారత మాజీ ప్రధాని, తెలుగుజాతి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కొల్లాపూర్ ప్రాంత కవులు, రచయితలు శుక్రవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వారిలో తెలుగు భారతి సంస్థ ప్రధాన కార్యదర్శి, సాహితీవేత్త వేదార్థం మధుసూదన శర్మ, డాక్టర్ గుడేలి శీనయ్య, ఆమనికృష్ణ, వేముల కోటయ్య, డాక్టర్ రామచందర్‌రావు, డాక్టర్ వీ.భాస్కర్‌రావు, డాక్టర్ ఏడవల్లి నాగరాజు, ఎజ్జు మల్లయ్య, మధుసూదన్‌గౌడ్ ఉన్నారు.

నేటి నుంచి జ్ఞాన సరస్వతీ ఆలయ బ్రహ్మోత్సవాలు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 9: జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో గల జ్ఞాన సరస్వతీ ఆలయంలో 10నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జ్ఞాన సరస్వతి సేవా సమితి ధర్మకర్త మండలి గౌరవ అధ్యక్షుడు లక్ష్మీశేఖర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 10న గణపతి హోమం, 11న సరస్వతి అమ్మవారికి సామూహిక అభిషేకాలు, 12న ఉత్సవ విగ్రహానికి సామూహిక అభిషేకాలు, 13న గురు దత్తాత్రేయ హోమం, 14న సరస్వతి హోమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9: మండల పరిధిలోని మారెడుమాన్‌దిన్నెకు చెందిన వంకేశ్వరం మహేశ్ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

వెల్దండ, ఫిబ్రవరి 9 : 19 ఏండ్ల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మండల వైద్యాధికారి స్వరూప అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రైతువేదికలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నేషనల్ డీ వార్మింగ్‌డేపై అవగాహన కల్పించారు. ఈ నెల 9న 11 గంటల నుంచి 12 గంటల వరకు అన్నిగ్రామాల్లో పిల్లలకు మాత్రలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌నాయక్, సూపర్‌వైజర్లు, హెచ్ఎంలు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: మండలంలో బోడబండతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సున్నపుతండాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కుంటలో పదిమంది కూలీలతో పూడికతీత పనులను శుక్రవారం ప్రారంభించారు. మొదటిరోజు ఎంపీడీవో చెన్నమ్మ పనులను, కూలీల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అంతకు ముందు గ్రామ పంచాయితీ నర్సరీని సందర్శించారు. ఆమె వెంట ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మధు, ఫీల్డ్ అసిస్టెంట్ అమరేశ్వర్ తదితరులు ఉన్నారు.

సబ్సిడీ రుణాలు మంజూరు

బిజినేపల్లి, ఫిబ్రవరి 9: మండలంలోని మహదేవునిపేటకు చెందిన ముగ్గురు రైతులకు సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు ఆర్థికసాయాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏపీజీవీబీ అధికారులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాంలో భాగంగా మంజూరైందని తెలిపారు. మహదేవునిపేటలో సత్యనారాయణ, ఎల్లస్వామి, శివశంకర్‌కు డెయిరీ ఫాం కోసం రూ.20 లక్షలు మంజూరు కాగా, వ్యాపారం చేయడానికి గేదెలను అందజేశారు. ఈ పథకం కింద 15 నుంచి 35శాతం వరకు సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో అభిలాశ్ రాజేందర్‌రెడ్డి, రాజమల్లి, కురుమూర్తి, తిరుపతి ఉన్నారు.

15నుంచి సూర్యనారాయణ స్వామి ఉత్సవాలు

తాడూరు, ఫిబ్రవరి 9 : మండల పరిధిలోని భలాన్‌పల్లిలో ఈనెల 15 నుంచి సూర్యనారాయణ స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి నాగభూషణశర్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. 17న సత్యానారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

వరి పంటల వివరాలు నమోదు చేయించుకోవాలి

తాడూరు, ఫిబ్రవరి 9 : వరిపంట మీద ప్రభుత్వం నుంచి బోనస్ రావాలంటే తప్పనిసరిగా రైతులు పొలాల్లో ఉండి, పంట వివరాలు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సాయిరమేశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇంద్రకల్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అగ్రికల్చర్ ఆఫీసర్‌తో కలిసి గ్రామ రైతులతో భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శివప్రసాద్, రైతులు విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతయ్య, శివ, రైతులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 9: పట్టణంలోని ఎస్‌పీవీ గుప్తా వృద్ధాశ్రమంలో శుక్రవారం పండ్లు పంపిణీ చేశారని వాడ్త్యావత్ రాజశేఖర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సతీమణి గువ్వల అమల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పండ్లు పంచామని తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు పాల్గొన్నారు.

రేపు టీజీ సెట్ ఐదో తరగతి ప్రవేశ పరీక్ష

లింగాల, ఫిబ్రవరి 9 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 11న ఆదివారం టీజీ సెట్ ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ బాలస్వామి శుక్రవారం తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 456మంది హాజరుకానున్నారని, పరీక్ష ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని, హాల్‌టికెట్‌తో పాటు బ్లూ, బ్లాక్ ఇంక్‌పెన్నులు, ఆధార్ గుర్తింపుకార్డుతో రావాలని పేర్కొన్నారు.

ఎస్సైకి సన్మానం

చారకొండ, ఫిబ్రవరి 9 : నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌కు బీఆర్ఎస్ నేతలు యాదయ్యగౌడ్, నరేందర్‌రెడ్డి, కొండల్‌గౌడ్, రాంలాల్‌నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ముత్యాలు, చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 9 : గ్రామీణ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపైన అవగాహన కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు కృషి చేయాలని ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. శుక్రవారం మండలంలోని మార్చాలను ఎంపీడీవో, ఎంపీవో దేవేందర్‌లు సందర్శించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచేలా ప్రణాళికలు వేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి రమేశ్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చారకొండ, ఫిబ్రవరి 9 : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి, ఏవో చిన్నహుస్సేన్ అన్నారు. శుక్రవారం స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా మండలంలోని మర్రిపల్లి, రామచంద్రపురం, గోకారం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య తదితర సమస్యలు లేకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట కార్యదర్శులు పాల్గొన్నారు.

11న కబడ్డీ సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 9 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఆదివారం కబడ్డీ సబ్‌జూనియర్ బాలబాలికల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్ శుక్రవారం తెలిపారు. క్రీడా ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు 2008 తర్వాత జన్మించి ఉండి 55 కేజీల బరువు లోపు ఉన్నవారు తమ స్కూల్ బోనఫైడ్, ఆధార్‌లతో క్రీడా నిర్వాహకులు రమేశ్, మోహన్‌లకు అందజేయాలన్నారు. ఎంపికైన వారు సూర్యాపేట జిల్లాలో నిర్వహించనున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9912524385, 9951629694 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, ఫిబ్రవరి 9 : మండలంలోని పంజుగులలో అనారోగ్యంతో మృతి చెందిన బాలమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3 వేల ఆర్థికసాయాన్ని భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు పరుశరాములు, ఇప్పసాయి, రాజేశ్, సురేందర్ పాల్గొన్నారు.

పంటల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలి

లింగాల, ఫిబ్రవరి 9: యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లభాపూర్ శివారులో సాగుచేసిన మొక్కజొన్న, వేరుశనగ, వరి పంటలను పరిశీలించారు. యాసంగిలో మండలంలో 1,450 ఎకరాల్లో వరి, 160ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనిధి పాల్గొన్నారు.

వ్యవసాయరంగానికి పెద్దపీట వేయాలి

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని, రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతుబంధు, క్వింటా ధాన్యానికి రూ.500లు బోనస్ అమలుచేయాలన్నారు. ఆటో కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా మారాయని, ఇంటిఅద్దెలు చెల్లించలేని స్థితిలో రెండునెలల్లోనే 21మంది ఆత్మహత్య చేసుకొన్నారని అన్నారు.